# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27.10.2018.**

## నగరంలోకి ప్రవేసించిన డ్రగ్స్ మాఫియాపై టాస్క్‌ఫోర్సు పోలీసుల దాడి డ్రగ్స్ కలిగి ఉన్న ఐదుగురు మహిళలు మరియు ఇద్దరు మగవాళ్ళ అరెస్ట్
## ఆదిలోనే డ్రగ్ మాఫియాను అడ్డుకున్న నగర పోలీసులు

***నిందితుల వద్ద నుండి 4 గ్రాముల కొకైన్, 10 గ్రాముల హెరాయిన్ మరియు 10 సెల్‌ఫోన్స్ స్వాధీనం***

విజయవాడ నగరంలోని పరిసర ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, సంఘ విద్రోహ శక్తులపైన ప్రత్యేక దృష్టిపెట్టి, ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న గంజాయి, గుట్కా తదితర మత్తు పదార్థాలపై దృష్టిపెట్టి వాటిని సరఫరా చేస్తున్న నిందితులను అరెస్టు చేయడం జరిగింది. ఈ క్రమంలో అమరావతి రాజధానిలో భాగంగా ఉన్న విజయవాడ ప్రాంతంలో యువతీ, యువకులను మరియు సంపన్న కుటుంబాలకు చెందిన వారిని టార్గెట్ చేసుకుని డ్రగ్స్‌ను ఎరగా చూపి, వారిని ఊబిలోకి దించి వారి దగ్గర నుండి అధిక మొత్తంలో నగదును వసూలు చేయడానికి సన్నద్ధమైన ఏడుగురు సభ్యులను టాస్క్‌ఫోర్స్ మరియు అజిత్‌సింగ్ నగర్ పోలీసులు కలసి సంయుక్తంగా వలపన్ని అరెస్ట్ చేయడంతో పాటు ముఠా సభ్యుల నుండి అత్యంత ప్రమాదకరమైన మరియు ఖరీదైన ***4 గ్రాముల కొకైన్, 10 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.***

టాస్క్‌ఫోర్సు ఏసిపి శ్రీ రాజీవ్ కుమార్, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యమ్.వి.వి.జగన్‌మోహన్ రావులకు డ్రగ్స్ గురించి అందిన పక్కా సమాచారం మేరకు వారి సిబ్బందితో కలసి ది.27.10.2018న విజయవాడ అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పైపుల రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో అక్కడ ఏపి 21ఎక్స్‌వై 1221 నంబరు గల మహేంద్ర టియువి 300 కారును ఆపి అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులైన **(1) ముంబాయికి చెందిన పల్లవి గణేష్ నికుంబు(30), (2) పశ్చమ బెంగాల్‌కు చెందిన రేష్మాసర్థాన్(32), (3) ముంబాయికి చెందిన ఓంకార్ పురుషోత్తం(30)**లను అదుపులోకి తీసుకుని వారివద్ద నుండి **4 గ్రాముల కొకైన్, 5 గ్రాముల హెరాయిన్** మరియు 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. పట్టుబడ్డ నిందితులను విచారించడంతో మరో నలుగురు వ్యక్తులు కూడా పట్టుబడ్డ వారితో కలసి కొంత సేపటి క్రితమే హైదరాబాద్ నుండి విజయవాడ వచ్చి సీతమ్మవారి పాదాల వద్ద గల కృష్ణవేణి పుష్కర ఘాట్ వద్ద ఆ నలుగురు వ్యక్తులను ఉంచి వీరు మాత్రం ఇక్కడ పరిసర ప్రాంతాలలో మత్తు మందులు వినియోగించే వారి వివరముల గురించి తెలుసుకునేందుకు వచ్చినట్లు వెల్లడవడంతో వెంటనే అప్రమత్తమైన పోలీసు వారు ఆలస్యం చేయకుండా కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిదిలోని కృష్ణవేణి పుష్కర ఘాట్ వద్దకు చేరుకుని అక్కడ మెట్లపైన కూర్చుని ఉన్న **(4) పశ్చిమబెంగాల్‌కు చెందిన షేక్ మస్తాన్ అలీ(24), (5) గుజరాత్‌కు చెందిన సులెంకి రేఖ అలియాస్ సోనియా బేగం (30), (6) కొల్‌కత్తాకు చెందిన రహిమాబీబీ (34), (7) బెంగాల్‌కు చెందిన మొనియా సర్థార్(33)లన** అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి 5 గ్రాముల హెరాయిన్ మరియు 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

(మిగతాది రెండవ పేజీలో...)

పట్టుబడ్డ నిందితులు ముంబాయి, గుజరాత్, పశ్చిమబెంగాల్ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు కాగా పశ్చిమబెంగాల్, ముంబాయి ప్రాంతాల నుండి డ్రగ్స్‌ను విజయవాడకు తీసుకువచ్చినట్లు గుర్తించడం జరిగింది. ఈ క్రమంలో ఆదిలోనే ఏడుగురు సభ్యుల గల డ్రగ్ మఫియా ముఠాను విజయవాడ నగరంలో అడుగు పెట్టగానే అరెస్ట్ చేయడంతో పాటు వారి వద్ద నుండి మొత్తంగా 4 గ్రాముల కొకైన్, 10 గ్రాముల హెరాయిన్ మరియు 10 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకోవడం ద్వారా డ్రగ్స్ మాఫియా చర్యలను విజయవాడ పోలీసులు అదిలోనే అడ్డుకోవడం జరిగింది.

ప్రజారోగ్యానికి హాని కలిగించి, ప్రాణాలకు ముప్పును తెచ్చే డ్రగ్స్ సరఫరా చట్టరీత్యా నేరం మరియు ఇటువంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కావున అసాంఘిక కార్యకలాపాలు, సంఘ విద్రోహ శక్తుల సమాచారం మరియు ముఖ్యంగా మత్తు పదార్థాల విక్రయాలకు సంబంధించిన సమాచారం ఏదైనా ప్రజల దృష్టికి వస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్ 2579999, 2576956 గాని డయల్ 100కు గాని, 4వ లైన్ యాప్ ద్వారాగాని, విజయవాడ సిటీ పోలీస్ వాట్సప్ నెంబరు 7328909090 మరియు చేరువ నేర నియంత్రణ అవగాహన రథంకు గాని సమాచారము అందిస్తే నిందితులను ఉపేక్షించకుండా చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ గారు తెలియచేసినారు.

-- xx --